తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక




హైదరాబాద్ సోమవారం 23 - 03 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 5

# కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా
# నియామకపత్రం అందుకున్న అవిలిమల్లు

- పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళతా
- జిల్లా కార్యదర్శి అవిశెట్టి అవిలిమల్లు

## పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ చేతుల మీదుగా అందజేత



**ప్రజావారధి/మోత్కూరు**

కాంగ్రెస్ యాదాద్రి జిల్లా కార్యదర్శిగా నియమితులైన మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు ఆదివారం పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. జిల్లా కేంద్రంలో డీసీసీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం జిల్లా అధ్యక్షుడు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అధ్యక్షతన నిర్వహించారు. నియామకపత్రం అందజేసి పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అవిలిమల్లు గత కొన్నేండ్లుగా కాంగ్రెస్‌లో సీనియర్ నాయకునిగా పనిచేస్తూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ వాయిస్ బలంగా వినిపించారని, పార్టీ బలోపేతంతో పాటు గత ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ఎంతో పని చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా నియమితులైన అవిలిమల్లు మాట్లాడుతూ తన నియామకం కోసం కృషి చేసిన పార్టీ పెద్దలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, పర్రెపాటి యుగంధర్, సర్పంచులు పైళ్ల నర్సిరెడ్డి, గుండు యాదగిరి, జిట్ట సైదులు, కౌన్సిలర్ కారిపోతుల వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ ఎండి.సమిరుద్దీన్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ కుమార్, నాయకులు తండ సత్తయ్య, సుదగాని యాదగిరి, పాండు, నర్సయ్య, కొమురయ్య, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితునికి ఆర్థిక సాయం అందజేత

## రూ.30 వేల సాయం అందజేసిన ఎస్ఎస్సీ స్నేహితులు



**ప్రజావారధి/శాలిగౌరారం**

అనారోగ్యంతో బాధపడి ఆస్పత్రిలో చికిత్స పొందిన స్నేహితునికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని బాలిశెట్టిగూడెం గ్రామానికి చెందిన కుంభం సత్యనారాయణ అనారోగ్యం భారిన పడి చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం శాలిగౌరారం ఉన్నత పాఠశాల 2003 ఎస్ఎస్సీ బ్యాచ్ స్నేహితులు సత్యనారాయణను పరామర్శించారు. స్నేహితులు సేకరించిన రూ.30 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. స్నేహితునికి మనోధైర్యం కల్పించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజావారధి/మోత్కూరు**

భర్త చనిపోయి కష్టకాలంలో ఉన్న తోటి స్నేహితురాలికి స్నేహితులు అండగా నిలిచి ఆర్థిక సాయం అందజేశారు. విశ్వభారతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని మహ్మద్ బిపాషా భర్త రహీం చనిపోగా 2006-07 బ్యాచ్ ఎస్ఎస్సీ పూర్వ విద్యార్థులు రూ.40 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి పూర్వ ఉపాధ్యాయుడు బయ్యని రాజు, పూర్వ విద్యార్థులు తొట్ల నరేష్, కంసాని రాజిరెడ్డి, అంబటి శ్రీకాంత్, వనం మహేష్, శ్రీకాంత్



రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, పరశురాములు, దండెబోయిన మంజుల, గంగుల ప్రియాంక, నిలిగొండ భాగ్యలక్ష్మి, వంగ సంధ్య, మామిడి ఉష, హేమలత, స్వప్న, లోడంగి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## హరి విద్యాలయం 2006-07 ఎస్ఎస్సీ బ్యాచ్

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం హరివిద్యాలయం 2006-07 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సుమారు 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులంతా ఒకచోట కలుసుకుని ఆప్యాయంగా పలకరించుకుని ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను పంచుకుని ఆనందంగా గడిపారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు ఆంజనేయులు, రవి, సంపత్, మదన్, కవిత, మానస, రజినిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ధనుంజయ్, మహేష్, దయాకర్, శ్రీను, హాజీ, రమేష్, రవీందర్, విమల, ఇంద్రజ, శ్రీలక్ష్మి, మాన్సింగ్, జబ్బర్లాల్, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
23 - 03 - 2026

# ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి



- మండల అధ్యక్షుడు ఇరుకుల వెంకన్న
- మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న
- ఆర్యవైశ్య సంఘం పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజావారధి/మోత్కూరు**

ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి సభ్యులంతా కలిసికట్టుగా పని చేయాలని సంఘం మండల అధ్యక్షుడు ఇరుకుల వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆదివారం పట్టణ అధ్యక్షుడు మొగుళ్లపల్లి సోమయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని, ప్రతిఒక్కరూ తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు సోమయ్య ఐదేళ్ల కాలంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు, సంఘం లావాదేవీలను వివరించారు. అనంతరం నూతన పట్టణ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. పట్టణ అధ్యక్షునిగా మొగుళ్లపల్లి సోమయ్య మరోసారి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బండారు రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా మురారిశెట్టి శ్రీధర్, పీఆర్వోగా బద్దిశెట్టి సంతోష్, ఉపాధ్యక్షులుగా బుక్క విశ్వనాథం, సోమ లింగయ్య, అనంతల అశోక్, కార్యదర్శులుగా బుక్క చంద్రశేఖర్, ఇమ్మడి



రమేష్, పందిరి వెంకన్న, గౌరవ సలహా దారులుగా బుస్స శ్రీనివాస్, మిట్టపల్లి నాగేష్, గౌరు శ్రీనివాస్, సోమ నర్సయ్య, అనంతుల వెంకటయ్య, పల్లెర్ల వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా మాశెట్టి వెంకన్న, సోమ కార్తీక్, రాపాక శంకర్, సోమ కిరణ్, ఇమ్మడి వినోద్, తోనుపునూరి చంద్రశేఖర్, అల్లాడి సోమేశ్వర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు సోమ వెంకటేశ్వర్లు, సోమ సంతోష్, తిపిరిశెట్టి శ్రీనివాస్, గౌరు చంద్రశేఖర్, మండల కార్యదర్శి గుండా రాములు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
23 - 03 - 2026

## చేనేతకు అరకొర నిధులు కేటాయించి

# చేతులు దులుపుకున్న ప్రభుత్వం



- నిధులు లేక నిలిచిన చేనేత పథకాలు
- ఏండ్లు గడుస్తున్నా అందని ఎక్స్‌గ్రేషియా
- బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించాలి

## చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు

ప్రజావారధి/మోత్కూరు


చేనేత రంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకుందని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. ఆదివారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత పథకాల అమలు, కార్మికుల సంక్షేమం కోసం రూ.2 వేల కోట్లు అవసరముండగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేవలం రూ.258 కోట్లు మాత్రమే కేటాయించిందని, ఆ నిధులు ఏ మూలకూ సరిపోవన్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా నిధులు లేని కారణంగా ఏడాది గడిచినా అమలు కావడం లేదన్నారు. నేతన్న పొదుపు పథకంలో కార్మికులు ప్రతినెలా ఆర్‌డీ(వన్)లో జమ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం జమ చేయాల్సిన ఆర్‌డీ (టు) పది నెలలు గడుస్తున్నా పెండింగ్‌లోనే ఉందన్నారు. చేనేత కార్మికులు కొత్త పింఛన్ల కోసం ఏండ్లుగా ఎదురు చూస్తున్నారని, చనిపోయిన కార్మికులకు చెల్లించాల్సిన ఎక్స్‌గ్రేషియా సంవత్సరాలు గడుస్తున్నా బాధిత కుటుంబాలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతకు అరకొరగా నిధులు కేటాయించడంతో తీవ్ర నిరాశే మిగిలిందని వాపోయారు. చేనేత రుణమాఫీ, నేతన్న పొదుపు, నేతన్న భరోసా లాంటి పథకాలు, కార్మికుల సంక్షేమం అమలు కావాలన్నా కనీసం రూ.2 వేల కోట్లు కేటాయించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ముశం సత్యనారాయణ, ముశం శ్రీనివాస్ ఆయన వెంట ఉన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
23 - 03 - 2026

# గ్రామపంచాయతీ రికార్డుల్లో నమోదు చేయాలి

**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కాలనీలో ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని గ్రామపంచాయతీ రికార్డుల్లో నమోదు చేయాలని బీజేపీ మోత్కూరు మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ లేఅవుట్‌లో ప్రజా అవసరాల కోసం 1100 చదరపు గజాల స్థలాన్ని కేటాయించారని, ఆ స్థలంలో



బోర్‌వెల్, మిషన్ భగీరథ ట్యాంక్ ఉన్నాయని, అదే లేఅవుట్‌లో మరోచోట 137 చదరపు గజాల స్థలం కేటాయించగా అందులో తాగునీటి అవసరాల కోసం బోరింగ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఖాళీగా ఉన్న స్థలాలు కబ్జాకు గురయ్యే ప్రమాదముందని, ఆ స్థలాలను వెంటనే గ్రామపంచాయతీ రికార్డుల్లో నమోదు చేయాలని కోరారు. ఈ విషయమై ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును వివరణ కోరగా ప్రభుత్వం వేసిన లేఅవుట్‌లో ఉన్న స్థలాలు పంచాయతీ రికార్డుల్లో ఉంటాయని, ఒకవేళ లేనిపక్షంలో రికార్డుల్లో నమోదు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.